క్లుప్తంగా

గాంధీజీకి ఘన నివాళి



వాజేడు: మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామంలో గురువారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వెంకన్న, వేణుగోపాల్ కృష్ణ, వంశీ, రాంబాబు తదితరులు ఉన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

కన్నాయిగూడెం: క్రీడల్లో గెలుపోటములు సహజమని కాంగ్రెస్ రాష్ట్ర యూత్ కార్యదర్శి సూర్య అన్నారు. మండలంలోని ముప్పనపల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ క్రీడలు శుక్రవారం ముగిశాయి. గెలుపొందిన వారికి సూర్య బహుమతులు అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్సర్ పాషా, సుమన్, బోట నాగేష్, భిక్షపతి, చిట్టెం శ్రీనువాస్, రాంబాబు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల అందజేత



ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని మేడారం సమీపంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన జంగా సాయిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు సంతోష్‌రెడ్డి, వెంకటేశ్‌రెడ్డి శుక్రవారం హైమాస్ట్ లైట్లను బహూకరించారు. రెడ్డిగూడెం, మేడారం గ్రామాల్లో ప్రధాన రోడ్ల వెంట ఏర్పాటు చేసేందుకు రూ.28వేల విలువగల హైమాక్స్ లైట్లను గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తన తండ్రి సాయిరెడ్డి మృతి చెంది ఏడాది పూర్తయిన సందర్భంగా లైట్లను వితరణ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు అభినందించారు.

ఆర్థికసాయం

టేకుమట్ల: మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన సాద ఓదెలు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని సంఘమిత్ర ట్రస్టు చైర్మన్ గుర్రపు రవీందర్, వైస్ చైర్మన్ గుర్రపు రాజయ్య శుక్రవారం పరామర్శించి రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట గుర్రపు నరేందర్, తోట సాగర్, సాద జోగులు ఉన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



వ్యక్తి మృతదేహం

ఏటూరు నాగారం: మండలంలోని అల్లం వారిఘణపురం పంచాయతీ పరిధిలోని వీరాపురంలో అడవి ప్రాంతంలో మట్టిదారిలో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైందని ఎస్సై రాజ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్లూ కలర్ హాండ్ షర్ట్, నలుపు రంగు లోయర్ ధరించి ఉన్నారన్నారు. అతని ఎత్తు 5.3 ఫీట్లు, రంగు నలుపు, వయస్సు దాదాపు 35 సంవత్సరాలు ఉంటుందన్నారు. గుర్తిస్తే 87126 70090, 87126 70113 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.



వెంకటాపురం(ఎం): జమ్మిచెట్టు వద్ద పూజలు చేస్తున్న ప్రజలు



వాజేడు: ఆయిధ పూజలో ఎస్సై కృష్ణ ప్రసాద్



పస్రా పోలీస్ స్టేషన్‌లో..



మంగపేటలో..

ఘనంగా దసరా వేడుకలు

జిల్లా వ్యాప్తంగా దసరా వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జమ్మిచెట్టుకు శమీపూజను నిర్వహించారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ చేశారు. ప్రజలు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో భాగంగా రావణాసుడి ప్రతిమను దహనం చేశారు.


– సాక్షి నెట్‌వర్క్



ఏటూరునాగారం: శమిచెట్టుకు పూజలు చేస్తున్న భక్తులు



ఏటూరునాగారం: రామాలంయలో శమీపూజ నిర్వహిస్తున్న గ్రామస్తులు



ఏటూరునాగారంలో దహనం అవుతున్న రావణాసురుడి ప్రతిమ



మంగపేట: మల్లూరులో..



ఏటూరునాగారం: ర్యాలీగా వెళ్తున్న గ్రామస్తులు



కన్నాయిగూడెం: ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో..



గోవిందరావుపేటలో ఏర్పాటు చేసిన రావణాసుడి ప్రతిమ



పస్రాలో దహనం అవుతున్న రావణాసుడి ప్రతిమ



ఏటూరునాగారం: బాణసంచాకు నిప్పు అంటిస్తున్న సీఐ శ్రీనివాస్



ఏటూరునాగారంలో రావణాసురవధను తిలకిస్తున్న భక్తులు



వెంకటాపురం(ఎం): బొడ్రాయి వద్ద..



ఎస్ఎస్‌తాడ్వాయి: నార్లాపూర్‌లో దసరా వేడుకల్లో గ్రామస్తులు



ఎస్ఎస్‌తాడ్వాయిలో..

దుర్గాదేవి నిమజ్జనానికి ఏర్పాట్లు

ఏటూరునాగారం: తొమ్మిది రోజులపాటు ఎంతో ఘనంగా కొనసాగిన దుర్గాదేవి ఉత్సవాలు ముగిశాయి. 11 రోజులపాటు దుర్గాదేవి భక్తులకు 11 అవతారాల్లో దర్శనమిచ్చింది. అయితే ఈ సంవత్సరం దుర్గాదేవి 11 అవతారాలు దాల్చడంతో ప్రత్యేకత సంచరించుకుంది. 10 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ పదవతరాలను తిలకించడానికి భక్తులు మహిళలు దుర్గాదేవిని దర్శించుకుని తరించారు. మండల కేంద్రంలోని క్రాస్ రోడ్, రామాలయం, స్టార్ యూత్, అదేవిధంగా శివాలయంలో దుర్గాదేవి విగ్రహాల ఏర్పాటుచేసి 10 రోజులపాటు ఘనంగా అమ్మవారికి పూజలు నిర్వహించారు. మహిళలు యువత దుర్గాదేవి మాలను ధరించి ఈ పది రోజులపాటు దుర్గాదేవి సేవలు చేసుకున్నారు. శుక్రవారంతో ఉత్సవాలు ముగియడంతో శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గాదేవి నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఏటూరునాగారానికి సమీపాన గల గోదావరి తీరంలో దుర్గాదేవిని కమిటీ సభ్యులు నిమజ్జనం చేయనున్నారు.



రథాన్ని సిద్ధం చేస్తున్న కమిటీ సభ్యులు

ప్రత్యేక పూజలు

మండలంలోని రామాలయం, స్టార్‌యూత్ తదితర ప్రాంతాల్లో రాజరాజేశ్వరి అవతారంలో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి దర్శించుకున్నారు.

ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు



వాజేడు: అమ్మ వారిని ఊరేగిస్తున్న గ్రామస్తులు



చల్వాయిలో ఊరేగింపుగా తీసుకెళ్తున్న అమ్మవారు

గోవిందరావుపేట/మంగపేట: దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల నిమజ్జన వేడుకలు శుక్రవారం సాయంత్రం ప్రశాంతంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న అమ్మవారిని నిర్వాహకులు డప్పు, చప్పులు, డీజే మోతలు, నృత్యాల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి చెరువులల్లో నిమజ్జనం చేశారు. నిమజ్జన వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

వాజేడు: తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గామాత నిమజ్జన కార్యక్రమాన్ని మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో నిర్వహించారు. గ్రామస్తులు మండల పరిధిలోని పూసూరు బ్రిడ్జి వద్ద గోదావరిలో నిమజ్జనం చేశారు.

మొగుళ్లపల్లి: మండలంలోని మొగుళ్లపల్లి, ఇస్సిపేట, మేదరమెట్ల, మొట్లపల్లి, కోర్కిశాల తదితర గ్రామాల్లో దుర్గామాతను ప్రతిష్ఠించి తొమ్మిది రోజుల పాటు భక్తులు పూజలు చేశారు. శుక్రవారం దుర్గామాతను వాడవాడల ఊరేగించి పెద్దవాగులో నిమజ్జనం చేశారు. ఈ ఈ కార్యక్రమంలో శివరామ కృష్ణ భజన మండలి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల/టేకుమట్ల: చిట్యాల, టేకుమట్ల మండలాల్లోని పలు గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజుల పాటు భక్తులు దుర్గామాతకు పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భక్తులు, ప్రజలు బాజాభజంత్రీలు, కోలాటం చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామాల్లోని చెరువులు, వాగుల వద్ద దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేశారు.



రాజుపేటలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



టేకుమట్లలో దుర్గాదేవిని ఊరేగిస్తున్న భక్తులు



చిట్యాలలో దుర్గామాత శోభాయాత్రలో గ్రామస్తులు



మొగుళ్లపల్లిలో..

మిర్చి రైతుల కష్టాలు

- గోదావరి ముంపు.. అధిక వర్షాలు
- వరదలకు మునిగిన పంటలు
- ఆందోళనలో అన్నదాతలు

వెంకటాపురం(కె): అధిక వర్షాలు దానికి తోడు గోదావరి ముంపుతో మిర్చి రైతులు నష్టపోతున్నారు. ఆరుగాలం కష్టించి లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న పంట నీటి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక వర్షాలకు తోటల్లో నీరు నిల్వ ఉండి వేరుకుల్లు తెగులు వస్తుంది. తరుచు వస్తున్న గోదావరి వరద నీటిలో మిర్చి తోటలు మునిగి పంటలు దెబ్బతింటున్నాయన్నాయి. మండలంలో సూమారు నాలుగు వేల ఎకరాల్లో మిర్చి పంటను రైతులు సాగు చేస్తున్నారు. దెబ్బంతిన్న పంటలను పరిశీలించి రైతులకు సూచనలు అందించాల్సిన అధికారులు ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంటనష్టం అంచన వేసి రైతులకు పరిహారం అందించేలా చూడాల్సిన అధికారులు పంట వైపునకు కూడా రావటం లేదని రైతులకు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించి సూచనలు అందించడంతోపాట్లు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



దెబ్బతిన్న మిర్చి తోట

అధికారులు పరిశీలించాలి



ఏడు ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేశా. అధిక వర్షాకు తోడు గోదావరి వరదలకు పంట నీటిలో మునిగిపోయింది. పంటలను రక్షించుకునేందకు వ్యవసాయ శాఖ అధికారులు ఎలాంటి సూచనలు సలహాలు ఇవ్వడం లేదు. అధికారులు గ్రామాల్లో పర్యటించి పంటనలు పరిశీలించి సూచనలు సలహాలు ఇవ్వాలి.

– మల్లికార్జున్, రైతు, వెంకటాపురం(కె)

పంటలు నష్టపోతున్నాం..



అధిక వర్షాల కారణంగా మిర్చి మొక్కెతలను లేటుగా వేశా. కాని వర్షాలకు తోడు గోదావరి వరదల్లో పంట నీట మునిగింది. దీంతో పంటలను నష్టపోయాం. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టం ఎం చేయాలో తెలియటం లేదు.

– రవి, రైతు, వెంకటాపురం(కె)

సన్మానం



వంశీని సన్మానిస్తున్న ఆదివాసీ ఉద్యోగులు

వాజేడు: మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామంలో గురువారం ఆదివాసీ ఉద్యోగుల సమ్మేళన కార్యక్రమాన్ని సీనియర్ ఉపాధ్యాయుడు ఇర్ప వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల సాధించిన మొడెం వంశీని, మరికొంత ఉద్యోగులను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, పెండికట్ల రాంబాబు, వేణుగోపాల్ కృష్ణ, బాలాజి, ఎర్మ ప్రశాంత్, నాగమణి, వినోద, రామ కృష్ణ తదితరులు ఉన్నారు.